తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

18 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 124

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

- కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్
- 51వ భారత్ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యే ఛాన్స్
- కేంద్ర ప్రభుత్వం పరిశీలన తర్వాత బాధ్యతలు

న్యూఢిల్లీ,
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన

-మిగతా 2 లో



## మూసీ సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం

- మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం
- మూడు నెలలు కేటీఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగంచి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సీఎం రేవంత్

హైదరాబాద్,
తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై

-మిగతా 2 లో



## జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల పక్రియ
- పాత జీవో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన
- పీసీసీ చీఫ్, కేటీఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ

హైదరాబాద్,
తెలంగాణలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప-1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు

-మిగతా2 లో



## హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

- అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం
- హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు

చండీగఢ్,
హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో

-మిగతా 2 లో

# బీఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ



- తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- ఇది కేటీఆర్, కేసీఆర్‌దో కాదు...తెలంగాణ ప్రజలది
- కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది
- బీజపీ మత రాజకీయాలు చేస్తోంది
- బీఆర్ఎస్‌వి సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం..

-మిగతా 2 లో



## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

### అధికారులను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్,
ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్

-మిగతా 2 లో

# చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ



- బతుకమ్మ చీరలపై పొంతనలేని మాటలు
- సీతక్క మాటలు అర్థం లేనివంటూ హరీష్ విమర్శలు

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చీరలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ బతుకమ్మ చీరలతో ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలు మాయమయ్యాయి. బతుకమ్మ చీరలపై ప్రజలు ప్రశ్నిస్తే.. మంత్రులు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం

-మిగతా 2 లో

## మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

### ధరలు పెంచే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్,
తెలంగాణలో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. మద్యంతో ఎంజాయ్

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

(మొదటి తరువాయి)

తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# మూసీ సుందరీకరణ కాదు..

## మూసీ నది పునరుజ్జీవం

(మొదటి తరువాయి)

ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

(మొదటి తరువాయి)

కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టులలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ - 1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్-1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

(మొదటి తరువాయి)

ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# పకడ్బందీగా గ్రూప్- 1 పరీక్షలు

(మొదటి తరువాయి)

సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

# హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ ప్రమాణస్వీకారం

(మొదటి తరువాయి)

ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

# మద్యం ధరలపై కన్నేసిన సర్కార్

(మొదటి తరువాయి)

చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

# చీరలు లేకుండానే ముగిసిన బతుకమ్మ

(మొదటి తరువాయి)

శోచనీయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు అని సీతక్కను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా, ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారింది. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలుగా నెలకు రూ. 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కొక్కరికీ రూ. 25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్లు. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాలి

**-సామాజిక ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి...**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాలని సామాజిక ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి అన్నారు.గురువారం తెలంగాణ రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా తెలంగాణ రైతు సంఘం కార్యాలయం అబ్బా అనుకుంటాలో కామ్రేడ్ మద్దికాయల ఓంకార్16వ వర్ధంతి సందర్భంగా సోమ రామ్మూర్తి ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం సాగించి,భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో కామ్రేడ్ ఓంకార్ ప్రముఖ పాత్ర పోషించాడని తెలిపారు. ఓంకార్ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొని భూస్వామ్యుల వ్యవసాయ భూములను ఆక్రమించుకొని వారి యొక్క స్వాధీనంలో ఉంచుకున్న వందల ఎకరాలను, ఫారెస్ట్ భూములను రైతులు,కూలీలకు వేల ఎకరాలు పంచి దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా భూములకు కరెంటు సౌకర్యాలు ఏర్పాటు చేసి మూడు పంటలు పండే విధంగా చదనుపరుచుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి పంటలు పండించి దేశ ప్రజలకు ఆహారాన్ని ఈరోజు వరకు అందిస్తున్నారని తెలిపారు.అట్టి భూములను రైతుల నుండి లాక్కొని బడా పెట్టుబడుదారి కంపెనీలకు అప్పజెప్పే విధంగా ఇప్పటి ప్రభుత్వాలు చూస్తున్నాయని, ఈ భూములు రైతుల చేతిలోనే ఉండాలంటే ఓంకార్ చూపిన రైతాంగ పోరాట ఉద్యమాన్ని మరోసారి రైతుల భూములు కాపాడుకునే విధంగా పోరాటం చేయవలసిన అవసరం ముందుకు వచ్చిందని సోమ రామ్మూర్తి రైతాంగానికి పిలుపునిచ్చారు.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్ మాట్లాడుతూఓంకార్ ఆదివాసుల హక్కుల కొరకు ఫారెస్ట్ భూములు సేద్యం చేస్తున్న రైతులకు ఇచ్చే హక్కు పత్రాల కొరకు ఏజెన్సీ ఏరియాలో రైతాంగాన్ని ఐక్యత పరుస్తూ చట్టసభలో వీరి సమస్యను లేవనెత్తి వీరి భూమికి కరెంటు సౌకర్యాన్ని ఏర్పాటు చేపించడం జరిగిందన్నారు. కామ్రేడ్ ఓంకార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి, జిల్లా కోశాధికారి సిరుల రవీందర్, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోకిడ పేరయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, గుండె కర్ర రాజేశ్వరరావు, లాడే మోహన్ రావు, సోమిడి సాంబయ్య,కత్తి సుధాకర్, సముద్రాల బిక్షపతి, పొలబోయిన పైడి, రాయపురం కొమురయ్య, రవీందర్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**-అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి...**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్**
అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని స్వయంకృషి వృద్ధుల నిరాశ్రయుల ఆశ్రమ వృద్దులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం అమెరికా లో విద్యాలభ్యసిస్తున్న ఉమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు శారద- గోవర్ధన్ రెడ్డి దంపతుల ఆద్వర్యంలో వృద్దులకు దుప్పట్లను అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ముఖ్య మైన ప్రత్యేక రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. రానున్నది చలికాలం కావడంతో వృద్దుల అవసరం గమనించి దుప్పట్లు అందించడం అభినందనీయం అన్నారు.మానవ సేవ మాధవసేవ అని ప్రతి ఒక్కరూ వృద్దులకు ప్రేమ ఆప్యాయతలు పంచి సహకరించాలని,ఎవరికి వృద్ధాప్యం శాపంగా మారకూడదని డాక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో శారద, గోవర్ధన్ రెడ్డి, వృద్ద ఆశ్రమం నిర్వహకులు శోభా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు




**తరంగాలు ప్రతినిధి జఫర్:**
జనగామ జిల్లాలోని ప్రిస్టన్ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపికలలో జడ్పీహెచ్ఎస్ తిమ్మంపేట పాఠశాలకు చెందిన బాలికలు మంచి ప్రతిభను కనబరిచి, క్రీడా నైపుణ్యంతో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర షారోన్ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో బుల్లె స్పందన 9 వ తరగతి , పెండ్లి నిఖిత 9వతరగతి ,లకావత్ దీపికా 9వతరగతి,మాచర్ల రిషిత 9వతరగతి, బూక్య రాణి 8తరగతి విద్యార్థినిలు ఉన్నారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 18 నుండి 20వ తేదీలలో వరంగల్ జిల్లాలోని ఏనుమాముల మార్కెట్ వద్ద గల ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో జరుగుతాయని పాఠశాల (ఫిజికల్ డైరెక్టర్) వ్యాయామ దర్శకుడు శ్రీ కొండ రవి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి బాగ్యమ్మ , పాఠశాల దాత చాడా ప్రవీణ్ రెడ్డి,సభ్యులు అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని , పాఠశాలకు,మన గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీలను జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ భగత్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు అభినందించారు.

# మండలంలో అక్రమ పట్టాలు

**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు రెవిన్యూ పరిధిలో గల గుర్రంబోడు పునరావాసం భాధితులకు కేటాయించిన సర్వే నెంబర్ 540,541 నంబర్లలో భూమి లేకపోయిన దళారులు కొంతమంది వద్ద భారీగా డబ్బులు దండుకొని రెవిన్యూ అధికారులచే కుమ్మక్కై దొంగ పట్టాలు సృష్టించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఈనేపథ్యంలో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు తహసీల్దార్ లు సస్పెండ్ కావడం జరిగింది.అప్పట్లో ఈవిషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. హుజుర్ నగర్ తహసీల్దార్ గా పనిచేసి భూములను అక్రమ పట్టాలు చేసిన విషయం పై జైలు పాలైన తహసీల్దార్ జయశ్రీ కొంత కాలంపాటు మఠంపల్లి తహసీల్దార్ గా పనిచేసినట్లు అసమయంలో కొన్ని అక్రమంగా భూముల పట్టాలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆపట్టాలపై రైతు బంధు, రైతు రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారు.పోలీసుల విచారణలో మఠంపల్లి మండలంలో జరిగిన భూదందాలపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపిదొషులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గుడుంబా స్థావరాల పై పోలీసుల మెరుపు దాడులు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో గురువారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఎస్సై మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒకరిపై కేసు నమోదు చేసి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వసం చేశారు.ఈ ఈ సందర్భంగా ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా రూపొందించడానికి పోలీసులు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.గుడుంబా వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్సై ఇమామ్,కానిస్టేబుళ్లు రాజు మహేందర్,హైమ,అరుణ పాల్గొన్నారు.

# కీడు వచ్చిందని ఊరు ఖాళీ



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెంలో ఇటీవల వరుసగా మరణాలు సంభవించాయి. అనారోగ్యంతో కొంతమంది, రోడ్డు ప్రమాదంలో మరికొందరు, వయసు మళ్లిన వారు వరుసగా మృత్యువాత పడ్డారు. గ్రామానికి కీడు దాపరించడంతోనే ఈ అనర్థాలు జరుగుతున్నాయని భావించిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కీడు పోవాలంటే సూర్యోదయానికి ముందే పిల్లా పెద్దలతో సహా ఊరంతా ఖాళీ చేసి సూర్యాస్తమయం వరకు బయట ఉండాలని నిర్ణయించారు.

# మంత్రి ఉత్తమ్ కు పాలాభిషేకం



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**
రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ నాయక్ కి గురువారం మండలంలోని చెన్నాయి పాలెం గ్రామస్తులు పాలాభిషేకం చేయడం జరిగింది.కామాక్షికుంట తండా నుండి చెన్నాయి పాలెంగ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 20 లక్షలు నిధులను మంజూరు చేయించడం జరిగింది. ఈ విషయమై ఇరు గ్రామ ప్రజలు మంత్రి కి, మండల పార్టీ అధ్యక్షులు కి క్షీరాభిషేకం చేసి హర్ష వ్యక్తం చేయడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసీరామ్ నాయక్, మాజీ సర్పంచులు బానోతు నాగు నాయక్, భూక్య భరత్, భూక్య నాగు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులుమాలోతుపున్నా నాయక్,మాలోతుజ్యోతి శ్రీను నాయక్,భూక్య రవీందర్, గోవర్ధన్ నాయక్, సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ బానోతు నాగు నాయక్, మాలోతు బజ్జు నాయక్, బానోతు హథిరాం, బానోతు నరసింహ, శివ,ఈశ్వర్, సైది, లీల,లక్ష్మి,సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**లింగంగౌడ్ జాజుల**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కొమరం భీం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.భీం 84వ వర్ధంతిని పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ జల్, జంగల్, జమిన్ కోసం, ఆదివాసుల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం అన్నారు.అటవీ హక్కుల సాధనకు నిరంతరం పోరాడారని కొనియాడారు.ఆదివాసీలు, గిరిజన కుటుంబాలపై జరుగుతున్న దౌర్జన్యాలు, వేధింపులపై పోరాడారు.11 గ్రామాలను సంఘటితం చేసి నాటి నిజాం రాజ్యంపై తిరుగుబాటు చేసి సంచలనం సృష్టించిన వీరుడు భీం అని అన్నారు.ప్రతి ఒక్కరూ భీంను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, రవీందర్ నరేష్, శ్రీను ప్రియ సునీత దివ్య జ్యోతి మమత నాగలక్ష్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ధరలు అందుబాటులోకి తీసుకురావాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ నిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్యులకు ధరలు అందుబాటులో తీసుకోనిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం కేంద్ర కమిటీ మేరకు మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కూరగాయల దండ తో పెరుగుతున్నటువంటి ధరలకు వ్యతిరేకంగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని దాని పర్యావసరమే సామాన్య మానవులు జీవితాలు గుదిబండ లాగా మారి పెరుగుతున్న ధరలకు సతమతమవుతున్నారని వారు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరలను నియంత్రణకు పూనుకోవాలన్నారు.రోజు దినసరి కూలీ నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు ఈ పెరుగుతున్న ధరలకు జీవితాన్ని ఎదురిదలేక ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయము ఈ గుడ్డి,చెవిటి పాలకులకు అర్థం కావడం లేదని వారు తెలిపారు.సామాన్య మానవుడు పండుగల సమయంలో నిత్యవసర వస్తువుల కోసం కూరగాయల కోసం మార్కెట్లో వెళితే వారు అక్కడున్నటువంటి ధరలను చూసి బెంబలెత్తిపోతున్నారని, అయినా సరే ఈ ప్రభుత్వాలు వాటిని నియంత్రణ చేయడం లో పూర్తిగా విఫలమవుతున్నారని, ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరచి నిత్యవసర ధరలను నియంత్రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనేకంటి రామకృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి వస్కూల సూర్యం, కన్నెకంటి సీతారాములు, నీరజ, సైదులు, వెంకన్న, యశోద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ మండల శాఖ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మెరుగు కృష్ణ (కావలి కృష్ణ) చిన్న కుమారుడు నరేష్ మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఆత్మకూరు(ఎం)మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, సీనియర్ నాయకులు నాతి రాజు గౌడ్, మల్ల బీరయ్య, ఎండీ అజిమోద్దీన్, పాశం శేఖర్, నాతి బిక్షపతి, పొన్నగాని జహంగీర్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ మండల శాఖ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సింగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పన్నాల వెంకటరెడ్డి, తిరుమల రెడ్డిల తండ్రి పన్నాల మల్లారెడ్డి అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మండల శాఖ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి,స్థానిక మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, శ్రీహరి, వల్లాల రాములు, పంజాల మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ సోలోమన్ రాజు ని సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓగా బాధ్యతలు స్వీకరించిన సిఐ సోలోమన్ రాజుని బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , బి ఆర్ ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్ , మాజీ రైతు బంధు జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి , బిఆర్ఎస్ పల్లెర్ల గ్రామశాఖ అధ్యక్షులు సామా నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కార్యదర్శి జెన్నపాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## మండల పరిషత్ లో ఘనంగా వాల్మీకి జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజు వాల్మీకి జయంతి సందర్భంగా ఎంపిడిఓ రాములు నాయక్ వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీఓ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం







**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ఆది కవి,మహా కవి వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందని అన్నారు. మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. అందరికీ అనుసరణీయం అయిన రామాయణం రచించిన ఆది కవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను,తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని తెలిపారు. జ్ఞానం ఎవరో ఒకరి సొత్తు కాదని,కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని,అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని కలెక్టర్ అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ అధికారి పుష్పలత , జెడ్పీ సీఈఓ రామిరెడ్డి,జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జయంతి,ఇతర జిల్లా అధికారులు,వాల్మీకి సంఘం నాయకులు సాంబశివరావు,ఐలయ్య కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు వెంటనే చేయాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. గురువారం రోజున ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామం మార్కెట్ యార్డులో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ధాన్యాలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ఇప్పటికే రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో పోసారు అని వర్షాలు వస్తుండడంతో రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం మార్కెట్ యార్డులో తడిసి రైతు నష్టపోయే అవకాశం ఉందని గతంలోనే వర్షాలు




పడి ధాన్యం తడవడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాది రైతు ప్రభుత్వం అని అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు సన్న ధాన్యానికి మాత్రమే 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదని దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రైతు పండించిన ప్రతి గింజ వరి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు కోత విధించకుండా సరైన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మద్రిపల్లి మల్లయ్య, భాష బోయిన బుగ్గయ్య, మారుపాక సత్తయ్య, ఆవనగంటి సోమయ్య, బండ బీరయ్య, నిమ్మనగోటి మల్లయ్య, కూరెళ్ళ నాగయ్య, మారుపాక ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి





**-కోదండరాం కు వినతి పత్రం అందజేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్ ..**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో టిజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఉపకార వేతనాలు,ట్యూషన్ ఫీజులు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరేళ్లుగా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. సంవత్సరానికి 14లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. ఫీజుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలేజీ యజమాన్యాలు కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సుల్లో సీట్లు వచ్చినా...చదవలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలపై మొదటి ప్రాధాన్యతగా బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, రవీందర్, నరేష్,ప్రియ, సునీత,దివ్య,జ్యోతి, మమత,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

-తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

-నాలుగో రోజుకు చేరిన డిగ్రీ కళాశాలల బంద్

-కలెక్టర్ కు వినతిపత్రం అందజేత




**తరంగాలు సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ జూనియర్ వివిధ కళాశాలలో మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ టీపీడీపీఎంఏ డిగ్రీ కళాశాల బంద్ కు పిలుపునివ్వడంతో కళాశాల బంద్ గురువారానికి నాలుగో రోజుకు చేరింది. టిపి డిపిఎంఏ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ నుంచి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా డిగ్రీ, జూనియర్ కళాశాలకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు యజమాన్యాలు అద్దె చెల్లించలేని దుస్థితి దాపురించిందని, అధ్యాపకులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించడానికి కనీసం అప్పు చేసి చెల్లిద్దామంటే ఎవరు ఇచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ప్రైవేట్ కళాశాలలను, అధ్యాపకులను ఆదుకుంటామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగిలాయని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరలో పెండింగ్ లో ఉన్న 650 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి, అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ



కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి, నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల డైరెక్టర్ లు పిన్నం రవి, రాజశేఖర్, ప్రిన్సిపాల్ నగేష్, ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యంబాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి...



**తరంగాలు ప్రతినిధి/ పాలకుర్తి:**



ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం, దేవరుప్పల మండలం,రామరాజు పల్లి గ్రామంలో అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల నాయకుడు, అసెంబ్లీ టైగర్ ఓంకార్

-ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

బడుగు బలహీన వర్గాల నాయకుడు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అని ఎంసిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి కొనియాడారు. కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఓంకార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మర్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ ఓంకార్ నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడారని తెలిపారు. పోడు భూములకు పట్టాలు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. బలహీన వర్గాల పక్షాన అసెంబ్లీలో గొంతుకై నిలిచారని, అందుకే ఆయనను అసెంబ్లీ టైగర్ అని పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ మండల సహాయ కన్వీనర్ జాటోత్ బిచ్చానాయక్, బానోత్ రవి, బాదావత్ శ్రీను, బోశెట్టి శ్రీను, ఉల్లి ప్రతాప్, మర్రిపెల్లి నారాయణ, నాగబెల్లి రఘు, సపావట్ లింగా, కందుకూరి రమేష్, ఉల్లి రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

## రెండోసారి వాయిదా పడ్డ చర్చలు

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**



కేసముద్రం మార్కెట్ రేట్ ల విషయంలో రెండోసారి జరిగిన చర్చలు తిరిగి వాయిదా పడ్డాయనీ,23 అక్టోబర్ 2024న కూలి రేట్ల విషయంలో పరిష్కారం కానట్లయితే 24వ తేదీ నుండి ఐఎఫ్టియు కార్మిక సంఘం హమాలీ కూలీ కార్మికులు సమ్మెలోకి వెల్లలని కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారని శివారపు శ్రీధర్ తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా 40 సంవత్సరాల చరిత్ర కలిగిన విప్లవ కార్మిక సంఘం ఐఎఫ్టియు,టి యు సి ఐ లో వీలునమవుతున్నట్లుగా ప్రకటన అవాస్తవమైనదనీ,రెండు సంవత్సరాల క్రితం ఆవిర్భవించినటువంటి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా అనుబంధ సంఘం ఐఎఫ్టియు ఐఎఫ్టియు మాత్రమే వీలునమవుతుందని అన్నారు. ఇటీవల మార్కెట్లో జరిగిన యూనియన్ కు సంబంధించిన కార్మికులను గందరగోళపరిచే విధంగా తమ యూనియన్ కు చెందిన కార్మికుల్ని నిలబెట్టి చేసిన ప్రకటనలో వాస్తవం లేదని టి యు సి ఐ లో వీలునమవుతున్న ఐఎఫ్టియుకు మాకు ఎలాంటి సంబంధం లేదని కార్మికులు పరిశ్రమల యాజమాన్యాలు కార్మిక కర్షక విద్యార్థి మేధావులు అర్థం చేసుకోవాలని ఇలాంటి కార్మికులను గందరగోళపరిచే ప్రకటనలు నమ్మవద్దని కార్మిక కర్షక విద్యార్థి మేధావులకు వ్యాపార వర్గాలకు కార్మికులను కోరారు. ఇటీవల జరిగిన పోస్ట్ ఆవిష్కరణ లో గందరగోళపరిచే విధంగా కార్మికులను నమ్మించి తమ యూనియన్ కు సంబంధించిన ఊదరి వీరయ్య,నాన బాల దూడయ్య, జయమ్మ,కవిత, ప్రమీల, మంగమ్మ లను మాది ఐ ఎఫ్ టి యు అని నమ్మించి పోస్ట్ ఆవిష్కరణలు నిలబెట్టడం తిరిగి ఈరోజు ఆ కార్మికులు నమ్మించి మోసం చేశారని, మాకు నిన్న జరిగిన పోస్ట్ ఆఫీస్ కన్నా సంఘానికి సంబంధం లేదని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బట్ట మేకల రాజు,బండి రాజు,సకినాల ఐలయ్య,తరాల వెంకన్న,తురక రాధమ్మ,తార, సాంబలక్ష్మి,జాటోత్ మంజుల,పిన్నోజు విజయ,ఏమి, ఎలిశమ్మ, సమ్మక్క, శిరీష,హేమ్ల, బాదావత్ కవిత, బాదావత్ కృష్ణ,సరిత, లలిత,రంగమ్మ,రుక్కమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో పిఎస్ లు ,ఉపాధి హామీ ఏఫ్ఏలతో సమీక్ష సమావేశం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకి, ఉపాధి హామీ సిబ్బందికి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకి సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ రాములు నాయక్ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం -పరిశుభ్రత ప్రతి రోజు నిర్వహించాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్లకి ఆదేశాలు జారీ చేశారు. అదేవిదంగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురించి, ఎల్ఆర్ఎస్ సర్వే గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇంచార్జి ఎంపీఓ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపిఓ బి రమేష్,ఈసీ ఎస్ శ్రీనివాస్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఏ మల్లేశం, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

-హనుమకొండలోని రామ్‌నగర్ బ్రాంచ్ షైన్ స్కూల్‌లో హెచ్ఐవి,ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**

విద్యార్థి దశ నుండే హెచ్ఐవి,ఎయిడ్స్ పై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని టీబీ హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్,ఆర్డిఎంఎం స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఈశ్వర్స సంపూర్ణ సురక్ష కేంద్రం (ఎస్ఎస్కే) మేనేజర్ ఇక్బాల్ పాషా సూచించారు. గురువారం హనుమకొండ, రాంనగర్ బ్రాంచ్ షైన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ,ఆర్డిఎంఎం సంస్థ ఆధ్వర్యంలో ఐ.ఈ.సి క్యాంపెయిన్ను ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి, అధ్యక్షతన విద్యార్థులకు హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్,హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది. ఎలా వ్యాపించదు. రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష,చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలి. హెచ్ఐవి, క్షయ వ్యాధి సంబంధం,సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, హెచ్ఐవి యాక్ట్ 2017, ఏ.ఆర్.టి. మందులు, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేస్తూ అవగాహన కల్పించారు.



ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే ఆకర్షణలలో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని,నివారణ ఒక్కటే మార్గం అన్నారు. పెళ్లికి ముందు శృంగారంలో పాల్గొనడం ద్వారా సుఖవ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, వ్యాధి ఉన్నవాళ్ళతో కలసి తిన్నా ఉన్నా సోకదన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్, రాజేంద్ర ప్రసాద్, ఆర్ డి ఎం ఎం స్వచ్ఛంద సంస్థ ఔట్రిచ్ వర్కర్ ఎస్.అక్షర, ఏఎన్ఎం యధా లక్ష్మి, షైన్ పాఠశాల సిబ్బంది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులుగా గంట సంజీవరెడ్డి పరిశీలన?

-కాంగ్రెస్ పార్టీ ఎక్కువ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి వైపే మొగ్గు

-ఈసారి కేసముద్రం మండల వాసికి దక్కనున్న డిసిసి అధ్యక్ష పీఠం?





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులుగా గంట సంజీవరెడ్డి పేరు పరిశీలన ఉన్నట్టు విశ్వసినియ సమాచారం.కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధ్యక్షులు నియామకాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి పేరు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉన్నదని విశ్వసనీయ సమాచారం.40 సంవత్సరాల నుండి రాజకీయాలలో కొనసాగుతూ ప్రస్తుత కేసముద్రం మార్కెట్ చైర్మన్ గా ఉన్న సంజీవరెడ్డి పేరు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించారని సమాచారం.ఎందుకంటే గత డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి పదవి ఇచ్చే ఆలోచనలో ఉన్నందున జిల్లా పార్టీని నడిపే సత్తా ఉన్న నాయకుడిగా సంజీవరెడ్డికి పేరు ఉంది.డోర్నకల్, మహబూబాబాద్,ఇల్లందు నియోజకవర్గాలలో పట్టు కూడా ఉంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా మరియు పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేయడం జరిగింది.ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు. అంతేకాకుండా మంత్రి సీతక్క,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి కూడా అత్యంత సన్నితంగా ఉంటూ పార్టీ జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడంలో,జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుంది, గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 10 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షులుగా 20 సంవత్సరాలు కాల్వల గ్రామ సర్పంచ్ గా,సింగిల్విండో చైర్మన్ గా, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా మరల ప్రస్తుత మార్కెట్ చైర్మన్ గా ఉండడం జరిగింది. ఇంతకంటే పెద్ద అనుభవాలు కూడా ఎవరికి లేవు.మహబూబాబాద్ జిల్లా రాజకీయాలలో అజాతశత్రువుగా అందరి నోట్లో నాలుకగా ఉంటూ,కష్టం వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందర్నీ సమన్వయ చేసే వ్యక్తిగా పేరున్న వారు సంజీవరెడ్డి.జిల్లా రాజకీయాలలో వర్గాలకు తావు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించే వ్యక్తిగా సంజీవరెడ్డి ఉండడం చేత జిల్లా అధ్యక్ష పదవి అతనిని వరించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కావొద్దు






-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని గురువారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఒక ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి , సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీని అక్టోబర్ 3 నాడు ఎల్బీ స్టేడియంలో ప్రారంభించినారు. గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువతలో మెరికలాంటి క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని



పిలుపునిచ్చారు. సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.

# ఏనుమాములలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ నగరంలోని ఎనుమాములలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మూడు రోజులపాటు నిర్వహించె ఇట్టి వేడుకలను వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు పెనుకుల సాంబశివరాజు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా సాంబశివరాజు మాట్లాడుతూ,ఆనాటి అఖండ భారతావనిలో మొట్టమొదటి కవి అయిన వాల్మీకి మహర్షి వారసులుగా జన్మించటం బోయల అదృష్టం అన్నారు. ప్రతి వ్యక్తి ఎదో ఒక సమయంలో జ్ఞానోదయం పొందుతారని,అలాగే దొంగగా ఉన్న వాల్మీకి కూడా 50వ దశకంలో జ్ఞానిగా మారి 24000 పద్యాలతొ



రామాయణం రచించి గొప్ప మహర్షిగా మారాడని తెలిపారు.ఇట్టి వేడుకలో ఏనుమాముల గ్రామ వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిగ్గుల ఐలయ్య, కోశాధికారి పెనుకుల సదానందం, ఉపాధ్యక్షులు పెనుకుల కుమారస్వామి, పెనుకుల రాజు, కార్యదర్శులు పెనుకుల రమేష్,పెనుకుల రామచంద్రం,సభ్యులు పెనుకుల సాంబయ్య, పెనుకుల మల్లయ్య, నిగ్గుల మొగిలి, పెనుకుల అనిల్, రవిచంద్ర ప్రసాద్, శ్రవణ్, వినయ్, కిరణ్, చందు, నిగ్గుల క్రాంతి,సందీప్,బండ రమేష్, చందబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ సోలోమన్ రాజుని సన్మానించిన కొరటికల్ మాజీ సర్పంచ్లు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్లు కోల సత్తయ్య గౌడ్, కొడిమాల యాదగిరి గౌడ్, కొరటికల్ పాల సంఘం మాజీ చైర్మన్ చామకూర వెంకటయ్య తదితరులు పాల్గొని మండలం కేంద్రానికి నూతనంగా వచ్చిన సిఐ సోలోమన్ రాజుని కలిసి శాల్వ కప్పి సన్మానించినారు.

# ఈనెల 23 న బస్ పాస్ ల పంపిణీ

**తరంగాలు మఠంపల్లి** మండల కేంద్రమైన మఠంపల్లి లో సదరం క్యాంపు సర్టిఫికెట్ ఉన్న దివ్యంగులకు కోదాడ బస్ డిపో వారిచే ఉచిత బస్ పాస్ లను పంపిణి చేయనున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు. బస్ పాస్ తీసుకునేవారు ఆధార్ కార్డు, పాస్ ఫోటో సదరం క్యాంప్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని స్థానికంగా నుండి హైదరాబాద్ కు లగ్జరీ బస్ లలో వెళ్ళేవారికి యాభై శాతం సబ్సిడీ ఉంటుందన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన లతిఫ్ బి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి వంతు సహాయంగా 5000 రూపాయలు మృతురాలి కుటుంబానికి అందజేసిన సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారితోపాటు గ్రామస్తులు మృతి రాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాత కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించండి

-మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్...



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులను,10 ఏళ్లు కష్టపడ్డ పాత కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించాలని మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ జడ్పీటీసీ సదయ్య గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గెలిచినటువంటి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ ఎన్నికలలో అందరం ముందుండి కడియం కావ్య గెలుపు కోసం కరుడు గట్టిన కాంగ్రెస్ వాదులు కృషి చేసామని గుర్తు చేశారు. కావ్య గెలుపు కోసం కృషిచేసిన వారిని మరిచిపోయి ఈరోజు స్థానిక ఎమ్మెల్యే పదేళ్ల కాలం నుండి ఉన్నటువంటి కాంగ్రెస్ కార్యకర్తలను కాదని నిన్న మొన్న వచ్చినటువంటి టిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశాలు కల్పించడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు.కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సింగపురం ఇందిరమ్మ లకు విన్నవించుకునేది ఏమనగా కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పునాదులు అని మమ్మల్ని కాపాడుకోకపోతే రానున్న రోజుల్లో మేము ధర్నాలు, నిరసనలు చేపట్టడం తో పాటు అమర నిరాహార దీక్షకు దిగుతామని ఈ సభ ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తాటికాయాల శరత్ బాబు,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ రడపాక రాజ్ కుమార్,మండల సీనియర్ నాయకులు బానోతు లచ్చిరాం,గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు బిక్షపతి, ఓరుగంటి రాజు,కైరీక మల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లేత యాదగిరి, తిరుపతి,మద్రి రమేష్,ఉల్లి శివరాజ్,కుక్కల ఎల్లయ్య ,యువజన కాంగ్రెస్ నాయకులు సుమన్,రాజు, రాజేందర్,బాస్కర్, అఖిల్, యజాస్, బాబు, ఎల్లయ్య, నర్సయ్య, బాస్కర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు నుంచి పశువులను కాపాడుకోండి



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
గాలి కుంటు వ్యాధి భారీ నుంచి పాడి రైతులు తమ పశువులను కాపాడుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వై. రాధాకిషన్ అన్నారు . మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి,రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ డి. సారంగపాణి, మండల పశు వైద్యాధికారి డా సిహెచ్ రజిత, వెటర్నరీ అసిస్టెంట్ మంజుల, గోపాల మిత్రలు రాజు,సీహెచ్ నగేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఆకస్మికంగా మృతిచెందిన ఉపాధి హామీ టీఏ కిరణ్ కుమార్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
వికారాబాద్ జిల్లా తాండూరు మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం టీఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా మృతి చెందినారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని ఆత్మకూరు(ఎం) మండల ఉపాధి హామీ పథకం సిబ్బంది కార్యాలయం ముందు మృతుని చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించినారు.

## టి జె యు ఆధ్వర్యంలో అక్షర యోధుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు

-పాల్గొని నివాళులర్పించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ షానూర్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక వినాయక చౌరస్తాలో గురువారం రోజున అక్షర యోధుడు, నిర్భయ జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రం నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు సుధ గాని నరేష్, షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీవో కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**పినపాక/తరంగాలు**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి. సదానందం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ గారని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని .కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచాలను
# పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





-గీతకార్మకులకు అండగా కాంగ్రెసు ప్రభుత్వం బీర్ల ఐలయ్య

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు గౌడన్నలకు సేఫ్టీ మోకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం గౌడన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి



సారించి వారి కోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానికి గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ ఖిట్లను అందజేయనున్నారు. దీనిని దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి వారికి దశలవారీగా అందజేస్తూ అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.గీత కార్మికుల రక్షణకు



ప్రతీ నియోజకవర్గంలో 400 మందికి ప్రభుత్వం ఈ కిట్లు పంపిణీ చేస్తోందన్నారు.ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని. ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి చెట్లను పెంచేందుకు సర్కార్ ఆలోచిస్తోందన్నారు. ప్రతీ గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటుగా 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ లు అందజేస్తామని చెప్పారు.

## హరి ప్రసాద్ పై దాడులకు దిగిన
# తెరాస నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

-ధనావత్ సిద్దు నాయక్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ధనవత్ సిద్దు నాయక్ ప్రభుత్వ ఆసుపత్రిలో హరి ప్రసాద్ ని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, సిద్దు నాయక్ హరి ప్రసాద్ విద్యార్థుల నాయకత్వానికి సంబంధించిన అనేక పోరాటాలను గుర్తు చేసి,ఆయనను ప్రశంసించారు.ధనవత్ సిద్దు నాయక్ మాట్లాడుతూ, దామరచర్ల మండలం పరిధిలోని ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగే దాడులను ఉపేక్షించమని హెచ్చరించారు. గతంలో కూడా గ్రామపంచాయతీ మీటింగ్‌లలో సర్పంచ్లపై దాడులు జరగడం వంటి సంఘటనలు జరిగాయి. రైతులు



ధాన్యాన్ని సరైన మిల్లుల్లో అమ్మకుండా వేరే మిల్లుల్లో అమ్ముతున్నారని ఆరోపించి, దాని ప్రకారం దాడులు జరిగాయని తెలిపారు. ఈ పరిస్థితులు మామిళ్ళని అమ్మాలని చెప్పడం వంటి ఘటనలు కూడా ఉన్నాయి. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.సిద్దు నాయక్ మరోసారి చెప్పారు, దామరచర్ల మండలంలోని తండాల మరియు ఊళ్ళల్లో జరిగిన దాడులను కచ్చితంగా పరిశీలిస్తాం. మీ భరతం పడుతుందనే విధంగా ఈ దాడులను తట్టుకోవడం మీకు కష్టం అవుతుంది అని వెల్లడించారు.

ప్రధాన సందేశాలు:

1. హరి ప్రసాద్ పై జరిగిన దాడులకు సంబంధించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి.
2. ధనవత్ సిద్దు నాయక్ హరి ప్రసాద్ యొక్క పోరాటాలను గుర్తు చేసి, ఆయనను అభినందించారు.
3. దాడులకు గురైన కాంగ్రెస్ కార్యకర్తల పట్ల మద్ధతు మరియు సంఘటనలను కచ్చితంగా ఖండించడం.
4. తెరాస నాయకులపై తీవ్ర అభ్యంతరాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరం.

## పోరాటయోధుడు కొమరం భీంకు ఘన నివాళి

-కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...



**పినపాక /తరంగాలు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆదివాసి ముద్దుబిడ్డ,పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు,ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు గొగ్గల ఆర్కే దొర, కొమరం శ్రీను, తోలెం శ్రీను, కుర్సం సారయ్య, డి ఎన్ మూర్తి దొర,
పినపాక మండల అధికారులు తహశీల్దార్ నరేష్ ,ఎస్ఐ రాజ్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి..

-పూల దండ వేసి జోహార్లు అర్పించిన ఎం సి పి (యు)కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ సాయుధ పోరాట యోధులు, ఎం సి పి ఐ(యు) అగ్రనాయకులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16 వ వర్ధంతి సందర్భంగా, ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, విన్ రెడ్డి, హంస రెడ్డి వారు పూలదండ వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తెలంగాణ ఉద్యమంలో చేసిన గొప్ప కృషి, సామాజిక సేవకు దోహదం అందించారు. వారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు జరుగడం ద్వారా సమాజం అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు.అనేక మంది ప్రజల హక్కుల కోసం పోరాడి, మద్దికాయల ఓంకార్ వారి సేవలను మరింత గర్వంగా చెప్పుకునేలా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు కూడా వారి గొప్పతనాన్ని స్మరించారు, ఆయన దారిలోనే ప్రజల సేవకు తనను తాను అంకితం చేసేందుకు ప్రేరణ పొందుతున్నారని తెలిపారు.ఈ విధంగా, మద్దికాయల ఓంకార్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను, చరిత్రను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను పునరావృతం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# గిరిజన ఆచారాలను సాంప్రదాయాలను సంస్కృతిని గౌరవించాలి.

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైయున్న భద్రాచలానికి దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున దేవుని దర్శనం చేసుకొని గిరిజన ఆచార వ్యవహారాలు, సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి తగిన ప్రణాళికలు త్వరితగతిన ఏర్పాట్లు జరుగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నాడు దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప నారాయణరావుపేట గ్రామాలలో ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన నివాస గృహాలను మరియు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించుకొని ట్రైబల్ కల్చర్కు సంబంధించిన గిరిజన గ్రామాలను సందర్శించి రాత్రి బస చేయడానికి వారికి ట్రైబల్ కు సంబంధించిన ఏర్పాట్లు మాత్రమే కళ్ళకు కట్టినట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలోని ఇండ్లు పాతకాలంనాటి నిర్మాణము మరియు ఇంటి పరిసరాలు ఇంటికి వేసే రంగులు అన్ని గిరిజన కల్చర్కు సంబంధించినవే ఉపయోగించాలని అన్నారు. ఈ గ్రామాన్ని సందర్శించే టూరిస్టులకు గిరిజన సంప్రదాయ ప్రకారము ఆహ్వానించడం మరియు రాత్రి బస చేసేటప్పుడు గిరిజన వంటకాలకు సంబంధించిన వంటలనే వారికి రుచి చూపించాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. టూరిస్టులు వెళ్లిపోయేటప్పుడు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఎలా మర్యాద చేస్తారో ఆ విధంగా వారికి సాంప్రదాయానికి సంబంధించిన అంశాలు తెలియజేసి పంపించాలని, వారు పడుకోవడానికి కూర్చోవడానికి తప్పనిసరిగా వెదురుతో తయారుచేసిన మంచాలు కుర్చీలు మంచెలు ఉండాలని, వంటకాలలో దుంప కూరలకు సంబంధించినవి ఆకుకూరలకు సంబంధించినవి అలాగే రాగి జావా జొన్న జావా లాంటి ద్రవపదార్థాలు అందించాలని అన్నారు. పల్లెలలోని సాంప్రదాయాలు గిరిజనుల వేషధారణ పూర్తిస్థాయిలో పాతకాలపుదే ఉండాలని అన్నారు. ఈ గ్రామానికి సందర్శించడానికి వచ్చే యాత్రికులు ఇక్కడి కట్టడాలు మరియు గిరిజన వంటకాలు ఆరగించి తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా వెళ్లే విధంగా అతిథి మర్యాదలు చేయాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలే కాక పాతకాలపు నిర్మాణం ఉన్న ఇండ్లను గుర్తించి టూరిస్ట్ స్పాట్గా తయారుచేసి యాత్రికులు రోజంతా



ట్రైబల్ కల్చర్ గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆ దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గిరిజన వంటకాలకు సంబంధించిన రాగిజావ జొన్న జావా ఆరగించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఐదు మండలాల తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఐకెపి ఏపీఎంలు, దుమ్ముగూడెం ఆర్ఐ నరసింహారావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి





-మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ

**తరంగలు / నర్సంపేట ఆర్సీ :**
విద్యార్థులు అన్ని రంగాలలో సాంస్కృతిక, క్రీడా, యోగ,వైజ్ఞానిక రంగాలలో ముందుండాలని మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ అన్నారు.గురువారం మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను ఝాల్లి హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్ పాఠశాలల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.కళా ఉత్సవ పోటీలలో వోకల్ మ్యూజిక్,డాన్స్, విజువల్ ఆర్ట్స్,ఇన్స్ట్రుమెంతల్ మ్యూజిక్, ట్రేడిషానల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ పాపమ్మ మాట్లాడుతూ ఈ పోటీల్లో విద్యార్థులను తప్పకుండా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ పోటీల



వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తితో పాటు విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి కళా ఉత్సవ పోటీలలో తప్పకుండా పాల్గొనే విధంగా చేయాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు 18 వ తేదీన వరంగల్ లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఝాల్లి హైస్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ పుల్లూరి జగన్మోహన్, పాపయ్యపేట



కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెళ్ళి ప్రభాకర రావు,ప్రధానోపాధ్యాయులు ఉపాద్యాయులు తేజవత్ జయ,పోలేపల్లి రవి,అనుపమ,ఎర్ర రవీందర్,శశిధర్, సంతోష్ కుమార్,భిక్షపతి,తేజస్విని, పల్లవి,స్వప్న, రోజా,మాధవి,సరిత,శైలజ, శ్రీనివాస్ మరియు ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న,అశోక్ మరియు సీఆర్పీ లు సంపత్,స్వామి,బాలు,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి బీజేపీలోకి చేరికలు

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
భారతీయ జనతా పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోత్ రాజు, అధ్యక్షతన ఖానాపురం మండల బిజెపి నాయకులు రాదారపు అశోక్ సహదేవ్,రాసురి రంజిత్ గోవిందు రాజు యాదవ్, మంగళవారిపేట గ్రామ నాయకులు గిరిబాబు , శ్రీకాంత్, రమణయ్య, శ్రీను, చంద్రయ్య, పాపయ్య, వెంకన్న, చిరంజీవి, కొమ్మాలు, వేణు, రమేష్, ఉపేందర్, భరత్, సమ్మక్క, లచ్చమ్మ, నాగలక్ష్మీ, రాధ, ఎలేంద్ర, రజిత, హైమ , నాగమణి,స్వరూప,ఎల్లమ్మ, సరోజన,వీరలక్ష్మి. తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి సభ్యత్వ ప్రముఖ్ పాపారావు పార్టీలోకి ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా



ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నెక్కొండ, చెన్నారావుపేట మండలాలలో సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు,సీనియర్ నాయకులు యాకసాయన్న,పాపయ్య గారు,ఎర్ర కళ్యాని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,గోంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
చెన్నరావుపేట మండలం తొపన్ గడ్డ తండా గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ ఈర్య నాయక్ -వనిత దంపతుల కూతురు శిరీష-భరత్ కుమార్ వివాహ వేడుకకు వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావు పేట మాజి ఎంపీపీ జక్క అశోక్ యాదవ్,నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు సంగని సూరయ్య,నెక్కొండ మండల మాజి ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజి వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,నాయకులు వాగ్య నాయక్,ప్రభాకర్, మాతంగి రాజు,ధరవత్ శివరాం,బాలాజీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాకుబ్ రెడ్డి భౌతికదేహానికి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి నివాళి...





**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన బండ యాకూబ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి మృతుడి భౌతిక దేహానికి నివాళులర్పించారు. యాకుబ్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పెద్ది స్వప్న వెంట మండల మాజి ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సూరిపల్లి మాజి సోసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, మాజి మండల అధ్యక్షులు గాదె భద్రయ్య,మాజి సర్పంచ్ మారంపల్లి కొమ్మలు,బిఆర్ ఎస్ నాయకులు చార్ల సుధీర్ రెడ్డి,ధరవత్ శివరాం,మాతంగి రాజు,దుండిశ్రీను, ప్రభాకర్,మాతంగి అనిల్, మంగళపల్లి వెంకటేశ్వర్లు,ఒగ్గు వెంకటేష్, కళ్యాణ్,నాయకులు తదితరులు ఉన్నారు.

## వస్తాకొండూర్ గ్రామంలో గోదావరి జలాలకు పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామం సమీపం గుండా ప్రవహిస్తున్న బిక్కేరు వాగులో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ లు బిక్కేరు వాగులో గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు. సందర్భంగా, వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని,ఈ ప్రాంతంలో ఆలేరు నియోజకవర్గంలో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేస్తామని అందులో భాగంగా బిక్కేరు వాగులో నీరు వదిలి ఈ ప్రాంత రైతులకు మేలు చేకూర్చామని అన్నారు. నవాబుపేట రిజర్వాయర్ నుండి కుంటలు చెరువులు నింపే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గుండాల మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి పెద్ద పడిశాల మాజీ సర్పంచ్ నరేష్ , కాంగ్రెస్ నాయకులు పోడీశెట్టి వెంకన్న, సుదగాని రామచంద్రం, పొన్నగాని నారాయణ, చిందం ప్రకాష్, ఎండి సిరాజ్, దర సైదులు, ఆకుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**-మండల పశువైద్య అధికారిని డాక్టర్ రాధిక**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:**
పాడి రైతులు సకాలంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ జి రాధిక అన్నారు.గురువారం చెన్నారావుపేట మండలం కొనాపురం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని అన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు.అదేవిధంగా వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు.గ్రామంలోని సుమారు 100 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్ర ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల గౌడన్నలకు రక్షణ కవచ కిట్లను పంపిణీ చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మొదటి విడుతలో మంజూరు అయిన కాటమయ్య రక్షణ కవచ కిట్లను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మరియు ఎక్సైజ్ శాఖ అధికారుల చేతుల మీదుగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన గౌడ సోదరులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, రంగ స్వామీ గౌడ్,పొతగాని మల్లయ్య గౌడ్,రాగీరు లింగయ్య గౌడ్,నాతి స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడికి మారం రాము నివాళి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ గ్రామం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఈదునూరి జంపయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము జంపయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్మికుడిగా ఉండి నెక్కొండ పట్టణానికి చేసిన సేవలను ఈ సందర్భంగా మారం రాము గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య,సీనియర్ నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు,ఈదునూరి రవి, మాజీ వార్డు సభ్యులు బండారి రమేష్ యాదవ్,పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,వడ్డూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్,ఈదునూరి వెంకన్న,ఎర్ర శ్రీధర్,తెల్ల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.**

**-మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆదికవి,రామాయణ గ్రంథ రచయిత మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,మహర్షి వాల్మీకి రామాయణ గ్రంథాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని, మహాకవి వాల్మీకి జయంతిని అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. లఅనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది, బి.సి. సంఘం నాయకులు జక్కుల వెంకట రమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె. ఉపేందర్ రావు,డి. శ్రీనివాస్ రావు, ఎం. నరసింహా రావు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి.వెంకట రామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మి వరప్రసాద్,ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లా రావు,ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండించిన నరాల

**-ఖమ్మం జడ్పీ సెంటర్ లో సఖిమహిళా మండలిఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జెడ్పీ సెంటర్లో సఖి జాతీయా మహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో ఒక యువతి ఉద్యోగం చేసుకొని ఇంటికి వెళ్లడానికిఎదురు చూస్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఆ మహిళను ఎక్కించుకొని అత్యాచారాన్ని చేయడాన్ని సఖి జాతీయా మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.ఒక మహిళకు అర్ధరాత్రి స్వతంత్రం వచ్చినట్లుగా లేదు అనిపిస్తుంది.ఎందుకంటే మహిళలను బానిసలుగా చూస్తున్న తరం పోవాలి.కఠినమైన చట్టాలను పార్లమెంట్లో తీసుకొస్తే కానీ మహిళలపై అత్యాచారాలు మానభంగాలు ఆగవు ఇతర దేశాలలో మహిళలపై అత్యాచారాలు జరిగితే మానభంగాలు జరిగితే పబ్లిక్ లో నడిరోడ్డుపై ఏవిధంగా ఉరితీస్తారో ఆ విధమైనటువంటి చట్టాలను భారతదేశంలో తీసుకొని రావాలని సఖి జాతి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ అన్నారు.భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి.మహిళపై అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలను మానభంగం చేసి ముక్క ముక్కలుగా నరికి సంచులలో కట్టివేస్తున్నటువంటి సందర్భాలు ఎన్నో చూసాం. కాబట్టి మహిళలపై అత్యాచారాలు చేస్తే వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. లేదా ఉరి తీయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటీ నాగమణి, సిహెచ్ నాగమణి, దండమూడి గిరిజ,అనికా గౌరీ,రాయల సంధ్య,దామా స్వరూప,ఊటుకూరు సింధు,కేశవపట్నం రాజ్యలక్ష్మి, మహేశ్వరపు మాధవి,వేముల సీతక్క, కల్వకుంట్ల శాంతి,గెల్లా కృష్ణవేణి, దిరిశాల ఉమా,గంగుల శ్రీదేవి,యలమ కంటి అనసూయ,బల్లెం స్వరూప, రణబోతుల ఉమా,ఎస్ నాగమణి,అబ్బూరి సింధు,పత్రి అనసూయ, చింతల సుజాత,దుగ్గిరాల కోటేశ్వరి, ఇటికాల లత కె.కమల, ఇనగాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు హామీలను అమలు చేయండి

**-రైతు భరోసాతో పాటు కూలీ భరోసాను ఇవ్వండి**

**-బికెఎంయు నాయకులు తాటి**



**తరంగాలు/ఖమ్మం ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను తక్షణం అమలు చేయాలని భారత్ ఖేల్ ముజూర్ యూనియన్ (బికెఎంయు) జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు మాత్రం పూర్తి స్థాయిలో అమలవుతుందని మిగిలిన గ్యారెంటీలపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్ జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద మహిళా కూలీలకు ఏడాదికి రూ.19వేలు, వృద్దులకు రూ. వేలు దిన్యాంగులకు రూ. ఉవేల నెలవారి సింధన్ ఇస్తామని హామీ ఇచ్చాడని హామీని నిలబెట్టుకోవాలన్నారు. నిరుపేదలకు ఎటువంటి పై తనివ్వకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల వనలు కరత్రా ఖర్చులలో పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కూలీల పరిస్థితి ఇబ్బందికరంగా మారించన్నాడు. యం సరైన రీతిలో లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఆర్థిక చేయూతనివ్వాలని ఆయన కోరాడు. రైతులకు రైతు భరోసా అనులు చేస్తామని ప్రరణించారని అదే రీతిలో రూలీలకు ప్రభుత్వం అండగా నిలిచి హెూలీ భరోసాను ప్రకటించాలని తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశాను, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలో పోరాట కార్యవరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బికెఎంయు నాయకులు పగిళ్ల వీరభద్రం, రామలక్ష్మి పిల్లల రాంబాబు, భూక్యా సేనియా తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు మతి భ్రమించింది

-ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం
-ప్రజా శ్రేయస్సే ప్రథమ కర్తవ్యం
-కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి
-పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** కేటీఆర్ మానసిక పరిస్థితి సరిగలేదని,తన అధికార అహంకారం,డ్రగ్స్ నుండి బయటపడటానికి విత్ డ్రాల్ తో ఇబ్బంది పడుతున్నాడని డ్రగ్స్ ఉపయోగం కోసమేనని, కేటీఆర్ అమెరికా పర్యటన, నాడు మా ముఖ్యమంత్రి మిమ్మలని వైట్ చాలెంజ్ కి సవాల్ చేస్తే ఎందుకు రాలేదు?ల గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వానికి బుడిబుడి అడుగులేస్తోందనీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.ఇప్పుడే బారసాల అయింది అని చెప్పిన మీరు 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలు చేసే కేటీఆర్ పదేళ్ల మీపాలన తాలూకు ఆర్థిక విద్వంసం నుండి రాష్ట్రాన్ని బయటవేయడానికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని,కాంగ్రెస్ వచ్చాకనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది మీకు కనిపించడం లేదా? మహిళలకి ఉచిత బస్సు,గ్యాస్ సిలెండర్,పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కనిపించడంలేదా?అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది మీకాలం లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు కానీ మొన్ననే 11 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగింది,కేసుల గురుంచి కొంత మంది నాయకులు మాట్లాడుతున్నారు మీ ప్రభుత్వంలో బయటకు రావడానికి ప్రజలు భయపడ్డారు మీరు అనేక మంది మీద అక్రమ కేసులు పెట్టిన చరిత్ర మీది,మా ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఒక్క అక్రమ కేస్ కూడా నమోదు కాలేదాని అన్నారు.పొట్ల నాగేశ్వర రావు మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం పది నెలల ఈ పది నెలల కాలంలోనే ప్రజలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతున్నదని,గత ప్రభుత్వం చేసిన అప్పుల క్రింద 56 వేల కోట్లు అప్పు తీర్చడమే కాకుండా సమాంతరంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు.కెసిఆర్ బయటకు రాడు కేటీఆర్,హరీష్ లు ప్రభుత్వం మీద పసలేని విమర్శలు చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ఢిల్లీలో మోడీ కాళ్ళకి మొక్కి ఎఫ్ ఆర్ బి ఎం పరిధి దాటి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వీరు నేడు ప్రజా రంజకంగా సాకుతున్న పాలన మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని,గత ప్రభుత్వం మేము ఖమ్మం లో ఒక బంక్ ముందు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసనగా బంక్ ముందు ధర్నా చేస్తే నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మీద,నా మీద,జిల్లా అధ్యక్షులు మీద కేసులు పెట్టిన మీరు కేసులు గురుంచి చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.ఈ ప్రజా ప్రభుత్వంలో ఎవరి మీద అక్రమ కేసులు నమోదు కాలేదు.ఇక నైనా కేటీఆర్,కెసిఆర్,హరీష్ లు బుద్ధి మార్చుకొని ప్రభుత్వానికి సహాయంగా ఉంటూ నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలి అని హితవు పలికారు.బాలసాని లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశంలో మరే ప్రభుత్వం ఇవ్వని విధంగా నెల రోజుల్లోనే రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసింది. మరో 13 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, వీకొన్ని కారణాల వలన రుణ మాఫీ ఆలస్యం అవుతుంది కానీ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చిత్తశుద్దిగా ఉన్నది 18 వేల కోట్లు చేసాం మరో 13వేల కోట్లు చేస్తాం అని స్పష్టంగా చెపుతుంది. గతంలో వరదలు వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే వరద సహాయం ప్రకటించేది..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 16500 వేసింది వీరిలో కూడా కొన్ని టెక్నికల్ ప్రోబ్లం వలన ఆగినవి ఇవి కూడా త్వరలో వేస్తాం అని చెపుతున్నామని అన్నారు. నల్లమల్ల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ౖతుల కోసం రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసింది త్వరలోనే పూర్తిస్థాయిలో అందరికీ రుణమాఫీ అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే రైతు భరోసా లేట్ అయ్యింది..త్వరలోనే పెంచి రైతు భరోసా ప్రభుత్వం వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ,ఏస్ సి సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నీట్ లో సీట్ సాధించిన శివ భార్గవి

-చల్లగుళ్ళ నిఖిల్ 20వేల ఆర్థిక సహాయం
-అభినందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా 20 వేల ఆర్థిక సహాయం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా:** సత్తుపల్లి పట్టణం-గుడిపాడు కు చెందిన నాయకపోడు గిరిజన కులానికి చెందిన రాజిని ప్రసాదు-నాగమణి దంపతుల కుమార్తె శివ భార్గవి ఇటీవల నీట్ లో సీటు సంపాదించింది.ఈ సందర్భంగా నిరుపేదలైన వారి కుటుంబం ఎంబిబిఎస్ చదవడానికి అయ్యే ఖర్చు కోసం పత్రికలను ఆశ్రయించగా అమెరికాలోని నివసిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు కుమారుడు చల్లగుళ్ళ నిఖిల్ దంపతులు ఆ విద్యార్థినికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ విద్యార్థిని చదువు పూర్తయ్యే వరకు ప్రభుత్వం తరుపున మా వంతు ఎలాంటి సహాయం అయినా మా తరుపున చేస్తామని ప్రకటించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాల పై దాడులు



**తరంగాలు -నర్సింహులపేట** నర్సింహులపేట మండలం లోని రూప్ల తండ లో గురువారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఎస్సై మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పలువురు పై కేసు నమోదు చేసి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని,500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వసం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా రూపొందించడానికి పోలీసులు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.గుడుంబా వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

-మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా బోనకల్ :** మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం.చిట్టిబాబుకు,ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు,రామాపురం గ్రామానికి చెందిన జి.లక్ష్మికి,చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకున్న ఆటో డ్రైవర్ రాకేష్



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** మండలంలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన అన్నేబోయిన రాకేష్ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు .రోజు వృత్తిలో భాగంగా గురువారం ఆటో నడుపుతున్న క్రమంలో ప్యాసింజర్ మరాఠీ కట్టమ్మా ఆటో ఎక్కింది.ఆటో దిగి వెళ్తున్న క్రమంలో తన హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలో మర్చిపోయింది. ఆటోలో ఉన్న హ్యాండ్ బ్యాగును గమనించిన ఆటో డ్రైవర్ రాకేష్ కట్టమ్మా ఇంటికి వెళ్లి ఆ బ్యాగును అప్పగించాడు.ఆ హ్యాండ్ బ్యాగులో 6000 రూపాయల తో పాటు విలువైన కొన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని, నిజాయితీతో వాడిని తీసుకువచ్చి అప్పగించిన ఆటో డ్రైవర్ రాకేష్ కు కట్టమ్మా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా తోటి ఆటో డ్రైవర్లు ముత్యాల సారంగం, స్వామి, గ్రామస్తులు రాకేష్ ను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ దేశాయిపేట 15వ డివిజన్ లో బుధవారం డీకన్వెన్షన్ లో ఇనుముల ప్రమోద్ (శ్రీలేఖ) వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ సౌరం అభిలాష్ హాజరై బోకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను విజయ్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుమ్మరి పూర్ణ,బర్ల రజిత,యువత పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న పోన్ లు అందచేత



**తరంగాలు -నర్సింహులపేట** ఇటీవల కాలంలో పోగొట్టుకున్న విలువైన ఫోన్లను బాధితులకు అందజేసినట్లు నర్సింహులపేట ఎస్ఐ సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండలంలోని కొంతమంది తమ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసు వారు సెయిర్ అనే వెబ్సైట్ ద్వారా ఫోన్లను వెతికి ఈ రోజు ఐదు ఫోన్ లను బాధిత వ్యక్తులకు అందించడం జరిగిందన్నారు.సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ సురేష్,కానిస్టేబుల్ విజయ్ లను పలువురు అభినందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ సమస్యలను విన్నవించారు.ఆయా సమస్యలకు త్వరలోనే పరిష్కార మార్గాలు చూపుతానని సానుకూలంగా స్పందించినారని ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు.వాటిలో సింగరేణి మండలానికి సింగరేణి నుండి రావలసిన షేప్ నిధులు,సింగరేణి మండలానికి డిగ్రీ కాలేజీ,గ్రామాలలో మౌలిక సదుపాయాల నిమిత్తం ప్రత్యేక నిధుల కేటా ఇస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



తరంగాలు ప్రతినిధి/ వరంగల్:



వరంగల్ జిల్లా సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ చౌరస్తాలో ఉదయం 9:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ వందల మంది ప్రజలు నరేంద్ర మోడీ పాలనకు మద్దతు పలుకుతూ సుమారు 600 మంది సభ్యత్వం పొందారని తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 57,000 మంది స్వచ్ఛందంగా సభ్యత్వం పొందడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా,రేపల్లె స్వర్ణజ, తోటకూరి రాజేశ్వరి,మార్త ఉష,పిట్ట సరస్వతి,ఐతం స్వరూప,దేవిక,అపర్ణ,శర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకమ్ హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## డిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల యుగంధర్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:



విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం విమానాశ్రయాన్ని త్వరగా నిర్మించాలని, అదేవిధంగా వ్యవసాయ రంగానికి,అక్వా రంగానికి ఉపయోగపడే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన"డ్రోన్"లను భారతదేశంలో అనుమతులు ఇవ్వడం ద్వారా విమానయాన శాఖ సేవలను దేశవ్యాప్తంగా వున్న రైతులకు విస్తరింప చేయాలని సూచించారు.

## రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు**



వనపర్తి తరంగాలు

గురువారం మధ్యాహ్నం కలె క్టర్ ఛాంబర్ లో రోడ్లు భావనల శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. మదనాపూర్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరు ను అయన ఆదేశించారు. అదేవిధంగా కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు. వనపర్తి బైపాస్ రోడ్డు గురించి సమీక్షిస్తూ మొత్తం 8 కిలోమీటర్ల బైపాస్ రోడ్డుకు భూసేకరణ పై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ప్రభుత్వ స్థలం, అటవీ శాఖ భూమి పోను మిగిలిన 19 ఎకరాల స్థలం భూసేకరణ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ, ఘనపూర్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు, పాన్గల్ రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. ఘనపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డు పై ఉన్న దర్గా, దేవాలయం తొలగించి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. బిజినేపల్లి రోడ్డు విస్తరణ లో భాగంగా మిగిలిపోయిన కొంత రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పానగల్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ పై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనపర్తి, పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, డి.ఈ సీతారామ స్వామి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పత్తి రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం

**-పత్తి రైతులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చెలగాటం**
**- రైతులంటే ఇంత అలుసా**
**-సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :

పత్తి రైతులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని,పత్తి రైతు గోస ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత 45 రోజులుగా నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతాంగం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.వర్షాలతో దాదాపు 70శాతం దిగుబడి తగ్గిందని,30శాంతం కూడా దిగుబడి వచ్చే గ్యారెంటే లేదన్నారు.వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8-10 క్వింటాళ్ళ పత్తి దిగుబడి రావాల్సి ఉంది.కానీ ఈ సారి ఎకరాకు 2-3 క్వింటాళ్ళ వరకే దిగుబడి వస్తుండటంతో రైతులు తీవ్ర దుఃఖంలో ఉన్నారన్నారు.పెట్టిన పెట్టుబడిలో 50శాతం పెట్టుబడి చేతికి వచ్చే పరిస్థితి లేదని,పంట నష్టపరిహారం ఇవ్వటానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ చట్టంలో ఏ పంట ఐనా అకాల వర్షాలతో ఇతర పకృతి వైఫరిత్యాల వల్ల 33శాతానికి మించి పంట నష్టం జరిగితే చట్టం ప్రకారం రైతు నష్టపరిహారం పొందడానికి అర్హులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జీవోలు చెబుతున్నాయన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రేస్ ప్రభుత్వం పత్తి రైతుల గోసపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 43,76,043 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు అయినట్టు క్రాప్ బుకింగ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ పొందుపరిచింది.గత ఎన్నికల సందర్బంగా కాంగ్రేస్ పార్టీ ధాన్యానికే కాకుండా పత్తికి కూడా క్వింటాల్ కు 475 రూపాయల బోనస్ ఇస్తామని మ్యానిఫేస్టోలో చెప్పింది. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8 క్వింటాళ్ళు వస్తుందని అంచనా వేసింది1663 కోట్ల రూపాయలు తెలంగాణ పత్తి రైతులకు కాంగ్రేస్ ప్రభుత్వం చెల్లించాల్సింది.కానీ రాష్ట్రంలో పత్తి అకాల వర్షాలతో పంట దిగుబడి పూర్తిగా పడిపోయింది.పెట్టుబడులు పూర్తయ్యాయి.నిబంధనల ప్రకారం 33శాతం పంట నష్టపోయినా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఉన్నా 70శాతం నేడు పంటలు నష్టపోయి ఉన్నాయి.పండిన రెండు మూడు క్వింటాళ్ళను ప్రైవేటు మార్కెట్ కు వెలితే 6-7 వేల లోపే దర పలుకుతుండటంతో రైతు నడ్డి మరోమారు విరిచినట్టౌతుంది.పత్తి కొనుగోలు దరలు నిర్ణయించడం కేంద్రప్రభుత్వ పరిదిలోని సీసీఐ పరిదిలో ఉంటుంది.ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రంలో ఉన్నప్పటికి సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటం వీరి పనితనానికి నిదర్శనం అన్నారు.రైతుల పట్ల ముఖ్యమంత్రికి, కేంద్రమంత్రులకు ఈ ప్రాంతం నుండి గెలిచిన ప్రజాప్రతినిదులకు ఏ పాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలోని విస్తీర్ణంలో 1/3 వంతు పత్తి పంట సాగైంది.పత్తి రైతుల పరిస్థితిపై శాస్త్రీయ కోణంలో రిపోర్టులు తెప్పించుకుని ఇప్పటికే సమీక్ష నిర్వహించాల్సింది.బారీ వర్షాలతో ఇటీవల పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. పత్తి పంట నష్టం మాత్రం ఎక్కడా లెక్కకు రావటం లేదు. నర్సంపేట నియోజకవర్గంలో 54 వేల పై చిలుకు ఎకరాల్లో పత్తి పంట సాగైనట్టు వ్యవసాయ శాఖ రిపోర్ట్ చేసింది.వ్యవసాయ శాఖ దిగుబడి అంచనా లెక్కల ప్రకారం 4లక్షల 34 వేల క్వింటాళ్ళ పైచిలుకు దిగుబడి వస్తుందని అంచనా వేసింది. దీని ప్రకారం కాంగ్రేస్ ఇచ్చిన మాట ప్రకారం సుమారు 21 కోట్ల బోనస్ ఇవ్వాలి కానీ అకాల వర్షాలతో పంట చేతికి రాలేదు.నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయతీలలో ఏ గ్రామంలో ఏ పార్టీ రైతు దగ్గరకు వెల్లి సర్వే చేసిన వ్యవసాయ శాఖ అంచనా వేసిన దిగుబడిలో 70శాతం తక్కువ గా దిగుబడి వచ్చింది. అంటే గత జీవోల ప్రకారం పంట నష్టపరిహారాన్ని పొందేందుకు ప్రతీ రైతుకు అర్హత ఉంది.కానీ ప్రభుత్వం సోయి తప్పి మొద్దు నిద్రలో ఉంది రైతుల సమస్యలు విస్మరించి రాజకీయాలనే పరమావదిగా ముందుకెల్తుందన్నారు.నడ్డి విరిగిన రైతన్నను పట్టించుకున్న పాపాన పోవట్లేదన్నారు.పంట దిగుబడి వచ్చిన చోట ఎకరాకు 475 రూపాయల బోనస్ చెల్లించాలి.పంట రాలేదు కాబట్టి గతంలో నష్టపరిహారం ఇచ్చిన విధంగా నర్సంపేట నియోజకవర్గంలో నేడు 54 వేల ఎకరాల పత్తి పంట నాశనం ఐనందున 54 కోట్ల నష్టపరిహారాన్ని కాంగ్రేస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ ఎక్కడా ముఖ్యమంత్రి స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఏ ప్రజాప్రతినిది అటువైపు ఆలోచన చేయటం లేదన్నారు. కనీసం సమీక్ష జరపడం లేదు.ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవటం వల్ల వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ దరకు అమ్ముకోవాల్సి వస్తుంది.సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకుంటే రైతులకు 7500 రూపాయల మద్దతు దర పొందే అవకాశం ఉందన్నారు.సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు మార్కెట్ లో 6-7 వేల దరకే అమ్ముకుని రైతులు నష్టపోతున్నారు. రైతు ఇంత తీవ్రంగా నష్టపోతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిదుల నుండి కనీసం ఎటువంటి సమీక్ష లేదు. రైతులకు ఖచ్చితంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని,దీనిపై రైతుల పక్షాన సంబందిత అదికారులకు వినతిపత్రాలు అందజేస్తామని, రైతులు సైతం పోరాటాలకు సిద్దమవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# ప్రేమ అనురాగాలకు ప్రతీక లతీఫ్ షాప్ ఉర్సు దర్గా....







**-ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు**
**-నాలుగు రాష్ట్రాల నుండి భక్తుల రాక**
**-భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన దర్గా**

తరంగాలు/నలగొండ ఆర్సీ :

ప్రేమ అనురాగాలకు ప్రతీకగా నల్లగొండ పట్టణంలోని సయ్యద్ హాజరత్ లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా నిలిచింది.భక్తులకు కొంగు బంగారంగా పేరుగాంచింది.ఈ దర్గాకు సంబంధించిన ఉర్సు ఈ సంవత్సరం రానే వచ్చింది.ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణలోని అన్ని జిల్లాల తో పాటు ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భక్తులు రానున్నారు.భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన ఈ దర్గా నల్గొండ పట్టణంలో నడిబొడ్డున గల గుట్టమీద ఉంది కనుక ఈ గుట్టకు లతీఫ్ సాబ్ గుట్ట అని పేరు ఉన్నది.

**-దర్గా నేపథ్యం.... పూర్వ చరిత్ర**

క్రీస్తు శకం 950 సంవత్సరంలో ఇరాన్ దేశానికి చెందిన హాజరత్ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి మత బోధనలు చేయడానికి నల్గొండ జిల్లాలోని జిల్లా కేంద్రంలోని గుట్టపైకి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడే భక్తులకు బోధనలు చేస్తూ వారికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ఉండేవారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఆయన తన మహిమల ద్వారా బాగు చేసేవారు. ఈ విధంగా అందరికీ మంచి చేస్తూ ఆయన అక్కడే





చనిపోవడంతో సమాధి కూడా గుట్టపైన కట్టారు .ఆ సమాధి ఉన్న ప్రాంతాన్ని ప్రస్తుతం దర్గా అని పిలుస్తున్నారు .లతీఫ్ సాబ్ మరణానంతరం ఆయన అన్నా కుమారులు కూడా గుట్టపైనే బోధనలు చేస్తూ అందరికీ మంచి చేసేవారు.

**-భక్తుల కొంగుబంగారంగా లతీఫ్ సాబ్ దర్గా**

భక్తుల కొంగు బంగారంగా లతీఫ్ దర్గా పేరుగాంచింది. గుట్ట ఎక్కాలి అంటేమొత్తం వెయ్యి మెట్ల వరకు ఉన్నాయి . మెట్లు ఎక్కలంటే కనీసం ఒక గంటసమయం పడుతుంది .దిగేటప్పుడు సులువు గనుక అరగంటలో కిందికి దిగవచ్చు. ఈనెల 17వ తేదీన ఉత్సవాలను ప్రారంభించడానికి రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ,ఎస్పీ శరత్చంద్ర పవర్ లు వచ్చారు . శుక్రవారం,శనివారం,ఆదివారం వరకు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.గుట్టను ఎక్కలేని వారు మెట్ల దగ్గరనే తమ మొక్కులను చెల్లించుకోవచ్చు. మూడవరోజు ఆదివారం కావలి అనే సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమం నిర్వహించనున్నారు .కర్ణాటక రాష్ట్రానికి చెందిన కావాలి బృందం ప్రత్యేకంగా వచ్చి ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**-వెలసిన దుకాణాలు , ఆహ్లాదకరమైన వాతావరణం**

లతీఫ్ షా ఉత్సవాలు ప్రారంభం గనుక గుట్ట ప్రధాన ద్వారం వద్ద గల మైదానంలో రకరకాల దుకాణాలు గెలిచాయి. అందులో మహిళలకు సంబంధించిన గాజుల దుకాణాలు, మేక్ అప్ కు సంబంధించిన దుకాణాలు, మిఠాయి దుకాణాలు, మిక్చర్ దుకాణాలు, పిల్లల బొమ్మల దుకాణాలు ,లకొబ్బరికాయల దుకాణాలు ,అగరవత్తుల దుకాణాలన్నీ కూడా వెలిశాయి. వాస్తవానికి ఉర్సు నాలుగు రోజులపాటు జరిగిన నెలలపాటు దుకాణాలు ఉంటాయి. ప్రతిరోజు మధ్యాహ్నం నుండి దుకాణాలు తెరవడం ప్రారంభిస్తారు రాత్రి 11:00 వరకు దుకాణాలు తెరిచే ఉంటాయి.గుట్ట దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం చోటుచేసుకుని ఉంటుంది.భక్తులకు ఇబ్బందులు కలవకుండా అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాము

**-ఎండి సమీవుల్లా ఖాద్రి- దర్గా మూతవల్లి**

లతీఫ్ సాబ్ దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నాము.నలువైపుల నుండి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యం కల్పించాము.గుట్టపై కూడా మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది.విద్యుత్ సౌకర్యం కూడా 24 గంటలు ఉంటుంది వచ్చే భక్తులు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలి .



## తగ్గేదేలే.. 'పుష్ప ది రూల్' నుంచి అల్లు అర్జున్ కొత్త పోస్టర్

నేషనల్ అవార్డు విన్నర్, టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్‌డేట్ వచ్చింది. మరో 50 రోజుల్లో 'పుష్ప ది రూల్' కౌంట్‌డౌన్ షురూ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'పుష్ప 2'. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక 'పుష్ప 2' విడుదలకు ఇంకా 50 రోజులు మాత్రమే ఉన్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. అయితే ఈ సినిమాను ప్రీ పోన్ చేసి డిసెంబర్ 05న విడుదల చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుండగా ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ, జగదీశ్ ప్రతాప్, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.




## డియర్ స్టూడెంట్స్'తో వస్తున్న నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'టెస్ట్ , 'మన్నాన్‌గట్టి 1960' చిత్రాలు పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్'తో సినిమాతో బిజీ కానుంది. ఇటీవల చిత్ర బృందం ఆమెను సెట్‌లోకి ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నయన్ ఓ ఫొటో షేర్ చేశారు. కాలేజీ స్టూడెంట్స్ చుట్టూ తిరిగే ఈ వినోదాత్మక చిత్రాన్ని సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నివిన్ పౌలీ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'లవ్ యాక్షన్ డ్రామా' చిత్రం తర్వాత నివిన్, నయన జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో నయన విద్యా రుద్రన్ అనే టీచర్‌గా కనిపించనున్నటు సమాచారం. ప్రస్తుతం నయన జాబితాలో 'అమ్మోరు 2', 'తని ఒరువన్ 2' చిత్రాలున్నాయి.గతేడాది జవాన్, ఇరైవన్, అన్నపూర్ణ చిత్రాలతో అలరించారు నయన్.



## అభిమానులకు కిక్ ఇచ్చే న్యూస్ చెప్పిన నిధి అగర్వాల్..

అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది.డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. తాజాగా ఈ రెండు సినిమాల్లో నటించడం గురించి తాజాగా నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు.. 'హరిహరవీరమల్లు' , 'రాజా సాబ్'లలో నేను నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఒకేరోజు ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో పాల్గొనడం మరింత ఆనందంగా ఉంది. అది కూడా ఒక సినిమా షూటింగ్ ఆంధ్రాలో, మరొకటి తెలంగాణలో జరుగుతుంది. ఈ రెండు సినిమాలు ఖచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది నిధి. దాంతో ప్రభాస్, పవన్ అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

## అడివిశేష్ డెకాయిట్ నుంచి శృతిహాసన్ ఔట్..

### - కొత్త భామను ప్రకటించే టైం ఫిక్స్..!

టాలీవుడ్ హీరో అడివిశేష్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డెకాయిట్ ఈ చిత్రానికి షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇప్పటికే లాంచ్ చేసిన డెకాయిట్ టైటిల్ టీజర్.. మాజీ ప్రేమికుల శత్రుత్వంతో సినిమా కొత్త పంథాలో సాగబోతుందని హింట్ ఇచ్చాడు డైరెక్టర్.అయితే ఎవరూ ఊహించని విధంగా డెకాయిట్ నుంచి శృతిహాసన్ తప్పుకుందని వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. తన పాత్రకు సంబంధించి, ప్రొడక్షన్ హౌస్‌తో నెలకొన్న సమస్యల కారణంగా నేపథ్యంలో శృతిహాసన్ సినిమా నుంచి తప్పుకుందట. ఈ నేపథ్యంలో మరో పాపులర్ హీరోయిన్‌ను శృతిహాసన్ ప్లేస్‌లో తీసుకున్నారట. అంతేకాదు వచ్చే వారమే ఆ హీరోయిన్ ఎవరో చెప్పబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే మరోసారి టైటిల్ టీజర్ నుంచి మరోసారి షూటింగ్ మొదలుపెట్టాల్సిందేనన్నమాట అడివి శేష్ ఇప్పటికే 'గూఢచారి'కి సీక్వెల్‌గా వస్తున్న 'జీ2' లో కూడా నటిస్తున్నాడు. వినయ్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ మూవీ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com